# కర్నూలు । నంద్యాల వార్త

1 మార్చి , 2024 శుక్రవారం పేజీలు 4


## రేషన్ షాపులలో రాగిపిండి - జేసీ ఎన్.మౌర్య

**: కిలో రూ.॥ ధరతో నేటి నుండి కార్డుదారులకు పంపిణీ**



**కర్నూలు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** జిల్లాలో మార్చి నెల 1వ తేది నుండి కార్డుదారులకు 11 రూపాయలకే కేజీ రాగి పిండి పంపిణీ చేయడం జరుగుతుందని పాత్రికేయుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ మార్చి నెల 1వ తేది నుండి కార్డుదారులకు 11 రూపాయలకే కేజీ రాగి పిండిని ఎండియు వాహనం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్లో కేజీ రాగి పిండి ధర దాదాపు 40 రూపాయలు ఉందని కాని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే కార్డుదారుల ఎంపిక ప్రకారం బియ్యంకు బదులుగా జొన్నలు, రాగులను అందజేయడం జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లాకు 6,76,209 కార్డులకు గాను 11,857 టన్నుల బియ్యము,360 టన్నుల చక్కెర, 676 టన్నుల రాగి పిండి, 671 టన్నుల జొన్నలు, 126 మెట్రిక్ టన్నుల రాగులు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో రైతుల దగ్గర నుండి 850 టన్నుల జొన్నలను పౌర సరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేసి కార్డుదారులకు బియ్యం కు బదులుగా అర్హత మేరకు జొన్నలను ఉచితముగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వంటగ్యాస్ పంపిణీ విషయంలో వినియోగదారుల నుండి ఏజెంట్ కార్యాలయం నుండి 15 కిలోమీటర్ల లోపు ఉన్న వినియోగదారుల నుండి ఏలాంటి రవాణా రుసుము వసూలు చేయరాదన్నారు. గ్యాస్ ఏజెన్సీ వారి నుండి 15 కిలోమీటర్ల లోపల ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి, 15 కిలోమీటర్లు దాటి ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి అన్న వివరాలను గ్యాస్ ఏజెన్సీ నుండి సేకరించి సమర్పించాలని డిఎస్ఓ ను ఆదేశించారు. జిల్లాలో జగనన్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ లు వేగవంతంగా సాగుతుందని ఇప్పటివరకు జిల్లాలో 62440 రిజిస్ట్రేషన్లు పూర్తయి నాయని పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్లు కూడా త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి ఎం షర్మిల, డీఎస్ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తులసి లాంటి నాయకుడు.. దొరకడం మా అదృష్టం..!

**- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి** 2లో

నాగలూటి గ్రామానికి మీరంతా రుణపడి ఉండాలి, ఎందుకంటే ఆ గుర్తింపు వల్లే నీకు పదవులు లభించాయి. మీ బలాన్ని వైకాపా ప్రభుత్వం కూడా గుర్తించింది. సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల తులసిరెడ్డి నీవు బలమైన నాయకుడివి మీలాంటి నాయకులు దొరకడం మా అదృష్టం అంటూ ఏపీ ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేర్కొన్నారు.

**మిడుతూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;** ఈ మేరకు గురువారం ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని, నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ధారా సుధీర్ ను వైకాపా నాయకులు తమ్మిదల సర్వేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ తమ్మిదల ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డిలతో పాటు వివిద గ్రామాల నుంచి



తరలివచ్చిన నాయకులు, స్థానిక ప్రజలు బాణసంచా పేలుస్తూ, పూలు వెదజల్లుతూ డబప్పులతో...

## బనగానపల్లె బాద్‌షా.. ఎవరు..!?



- నవాబుల గడ్డ .. ఎవరికి అడ్డాగా మారేను ..
- ఢీ అంటే ఢీ అంటున్న ఎమ్మెల్యే కాటసాని, మాజీ ఎమ్మెల్యే బీసీ
- కొలిమిగుండ్ల పై ప్రత్యేక పోకస్ పెట్టిన మాజీ ఎమ్మెల్యే
- వైసీపీ అసంతృప్తులే టార్గెట్‌గా వలసలకు తెరలేపిన బీసీ
- డైరెక్ట్, ఇండైరెక్ట్ పాలిటిక్స్‌తో వైసీపీని ఉక్కిరి బిక్కిరి చేయడానికి బీసీ ప్రణాళిక
- అంతే ధీటుగా ఎదుర్కొడానికి సిద్ధమవుతున్న ఎమ్మెల్యే కాటసాని
- మరింత రసవత్తరంగా మారనున్న బనగానపల్లె రాజకీయం ..
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే ..

• వివరాలు 2లో





ఉమ్మడి కర్నూల్ జిల్లాలోనే ఎంతో ప్రాధాన్యత కలిగిన నవాబుల గడ్డ బనగానపల్లె వచ్చే ఎన్నికల్లో ఎవరికి అడ్డాగా మారనుందోనన్న ఆసక్తి జిల్లా ప్రజల్లో తీవ్రంగా నెలకొంది. ఓవైపు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన కాటసాని కుటుంబం నుండి కాటసాని రామిరెడ్డి పోటీలో తలపడుతుండగా, మరోవైపు అనతి కాలంలోనే రాష్ట్ర తెదేపాలో కీలక నేతగా ఎదిగి, ఆర్థికంగా బలమైన నాయకుడిగా పేరుగాంచిన బీసీ జనార్ధనరెడ్డి తలపడుతున్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి సత్తా చాటాలని గత కొంత కాలంగా తీవ్ర కసరత్తు చేస్తుండగా, గత ఎన్నికల్లో ఓడిపోయిన బీసీ జనార్ధనరెడ్డి ఎలాగైనా ఈసారి ఎమ్మెల్యేగా గెలిచి, తెదేపా ప్రభుత్వం ఏర్పడితే జిల్లా రాజకీయాల్లో తనదైన శైలిలో చక్రం తిప్పాలన్న పట్టుదలతో వున్నారు. ఢీ అంటే ఢీ అంటున్న ఎమ్మెల్యే కాటసాని, మాజీ ఎమ్మెల్యే బీసీ రాజకీయ చర్యలతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక మందే నవాబుల గడ్డ బనగానపల్లె నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. ఒకరిపై ఒకరు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుతూ, ప్రతి రోజూ గ్రామాల్లో పర్యటిస్తూ మరింత వేడిని రాజేస్తున్నారు.

*కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :*

## సి.ఎం.పర్యటనపై అధికారుల ప్రత్యేక సమావేశం



**బనగానపల్లె, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 4వ తేదీన బనగానపల్లెకు వస్తున్నందున నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు,ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బనగానపల్లెలో రూ,.22 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాంతీయ వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించనున్నారు. అనంతరం హెలిఫ్యాడ్ మరియు సభాస్థలిని పరిశీలించారు.

## నేడు విద్యాదీవెన నిధులు విడుదల

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యాదీవెన పథకం కింద విద్యార్థులకు వారి సొమ్మును తల్లుల ఖాతాల్లో జమచేయనున్నట్లు తెలిపారు. విద్యాదీవెన పథకం కింద ఏపీ ప్రభుత ్వం మార్చి 1న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లా పామర్రులో జరిగే ఈకార్యక్రమం ద్వారా కంప్యూటర్ బటన్‌నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బులు జమచేయనున్నారు. విద్యాదీవెన పథకం కింద ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు సంబంధించి వారు చదివే కళాశాల ఫీజులను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి తల్లుల ఖాతాల్లో జమచేయనుంది. విద్యార్థులు చదువుకొని భవిష్యత్తులో రాణించేందుకు ఈసొమ్ము సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## మల్లన్న భక్తులకు ఎలోటు రానివ్వం: జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో నేటి నుండి 11వ తేది వరకు జరుగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మల్లన్న దర్శనార్థమై వచ్చే భక్తులకు ఎలాంటి లోటు రానివ్వమని నందా ్యల జిల్లా జాయింటు కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేసారు.సమీక్ష సమావేశంలో మహాశివరాత్రి స్పెషల్ ఫెస్టివల్ అధికారి చంద్రశేఖర అజాద్,మార్కపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా,దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు,అడిషనల్ ఎస్పి కె.ప్రవిణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గురువారం నాడు శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో తెలంగాణా,ఆ ంధ్ర రెండు రాష్ట్రల అయాశాఖలకు చెందిన అధికారులతో రెండవ మారు సమీక్ష సమావేశం నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను రెవిన్యూ, పంచాయితీరాజ్, వైద్యఆరోగ్య, పారిశుధ్యం,పోలిస్,ఫైర్,ఆర్ఆండ్‌బి,ఆర్‌టిసి,విధ్యుత్,అటవిశాఖ,తదితర శాఖల అధికారులందరు సమన్వయం చేసుకోని సేవా భావంతో పనిచేయాలని హితువు పలికారు.తమకు కేటాయించిన విధులు,భాధ్యతలను తప ్రకుండా నిర్వర్తించాలని తెలిపారు.సమావేశ అనంతరం విలేఖర్లతో మాట్లడుతూ ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు 11 రోజుల సమయంలో శ్రీశైలంకు 6లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.శివ భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు వచ్చే అవకాశం ఉంది కనుక పెద్ద ఎత్తున ఏర్పాట్లను కూడా చేయడం జరిగిందని వివరించారు.నడక దారిన వచ్చే వారి కోరకు 13 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ముఖ్యంగా కావాలసిన మందులు సప్లయ్



చేయడం జరుగుతుందని పారెస్ట్,రెవిన్యూ,దేవస్థానం వారు కోఆడ్‌నెట్ చేసుకోని నడక దారిన వచ్చేవారికి ఎ ఇబ్బంది లేకుండా చూసుకోవడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా క్యూలైన్లపై ప్రత్యేకమైన శ్రద్ద తీసుకోవడం జరుగుతుందని భక్తులకు అవసరమైన మంచీనీరు,అల్పాహారం,చలువపందిల్లు తదితర వంటి వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కన్నారు.ఈక్రమంలోనే భక్తులకు ఎప్పటికప్పుడు పరిస్థితిని మీడియా,సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలియ పరచడం జరుగుతుందని తెలిపారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి ఒక్క భక్తునికి కూడా ఒక మంచి సౌకర్యాలు కావాలో గతంలో జరిగిన తప్పొప్పులు సరిచూసుకోని ఈసారి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు. అదే విధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలకు ఒక హెల్ప్‌లైన్ సెంటర్,ఒక కమాండ్ కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.భక్తులందరు కూడా శ్రీశైలం వచ్చేటప్పుడు తగిన జాగ్రత్త తీసుకోని రండి డిపార్డుమెంటుతో కూడా కన్సల్‌టూ అవుతూ ఏమైన హెల్ప్‌లైన్ నెంబర్ కావాలంటే పారెస్ట్,రెవిన్యూ,దేవస్థానం,ఆర్ అండ్ బి శాఖలు కూడా అందు బాటులో ఉంటారని భక్తులందరు కూడా శ్రీశైలం వచ్చి మంచి గా దర్శనం చేసుకోని తిరిగి వెళ్లలని వారు కోరారు.

## ఇంటర్.. హంటర్..!

- క్షణం..వీక్షణం..పరీక్షలకు ప్రదక్షణం..
- ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..
- నేటి నుంచి 20వ తేది వరకు నిర్వహణ..
- సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా..నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ!..

"ఇంటర్మీడియెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షలు ఈ నెల 20 వరకు జరగనున్నాయి.. ఇందుకు సంబందించి ఏర్పాట్లు పూర్తయ్యాయి..ఓ వైపు సీసీ కెమెరాల ద్వారా అమరావతి నుంచే అధికారులు నేరుగా పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించేలా నిఘా పటిష్టం చేయనున్నారు. మరోవైపు సాంకేతికత వినియోగంతో మాస్ కాపీయింగ్ నిరోధానికి చర్యలు చేపడుతున్నారు. ఇంకోవైపు సెల్ఫ్ సెంటర్లలో చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లను సైతం బయట కళాశాలల నుంచి నియమించారు"

**కోసిగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.. ఈ నెల 20 వరకు కొనసాగనున్నాయి.. జిల్లాలోని 69 కేంద్రాలలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు.. ఇంటర్మీడియెట్‌కు సంబందించి పరీక్షలను రాయబోయే వారు ప్రథమ సంవత్సరం 22,239 మంది విద్యార్థులు పరీక్షను రాస్తుండగా, ద్వితీయ సంవత్సరంకు గానూ 25,175 మంది, మొత్తం జిల్లా వ్యాప్తంగా సుమారు 47,414 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, అంటే ఉదయం 8.30 గంటలకల్లా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు.. పరీక్ష ప్రారంభ సమయానికి ఒక్క నిమిషం దాటితే..అనుమతించేది లేదని అధికారులు సూచిస్తున్నారు.. ఇప్పటికే పరీక్ష సామాగ్రి, నామినల్ రోల్స్, సమాధాన పత్రాలు జిల్లాకు చేరుకున్నాయి.. జిల్లాలోని 40 పోలీసు స్టేషన్‌లలోని స్ట్రాంగ్ రూమ్‌ల్లో ప్రశ్న పత్రాలను భద్రపరిచారు. ఈ ఏడాది మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహిం చేందుకు ఇంటర్ బోర్డు చర్యలు చేపట్టింది.. ఇందులో భాగంగా సెల్ఫ్ సెంటర్లలో చీఫ్ సూపరింటెం డెంట్ల, ఇన్విజిలేటర్లను సైతం బయట కళాశాలల నుంచి పంపాలని ఆదేశించింది. దీంతో కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది విధులు నిర్వహించేందుకు అవకాశం ఉండదు..వాస్తవంగా సెల్ఫ్ సెంటర్లో ఆ కళాశాలలో చదివే పిల్లలు అక్కడే పరీక్షలు రాస్తారు.. ఛీఫ్, ఇతర అధికారులంతా ఆ కళాశాలకు చెందిన వారే ఉండేవారు..దీంతో ఇన్విజిలేటర్లు మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇచ్చేవారన్న ఆరోపణలు ఉన్నాయి..దీంతో ఏకంగా ఈ కేంద్రాలపైనే ఇంటర్ బోర్డు నిఘా పెట్టింది..ప్రస్తుత విద్యా సంవత్స రంలో ఇన్విజిలేటర్లు సైతం బయట నుంచి పంపాలని ఆదేశాలు

• వివరాలు 2లో

## అవ్వ నామ స్మరణంతో మార్మోగిన కోసిగి కొండలు..!

- రమణీయం యల్లమ్మ రథోత్సవం..
- పోటెత్తిన భక్త జనం..కల్లు, ఉప్పుతో అవ్వకు నైవేద్యం..



**కోసిగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** కోసిగి ప్రజల ఇలవేల్పు అయిన శ్రీరేణుక యల్లమ్మ రథోత్సవం గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, రమణీయంగా కన్నుల పండువగా జరిగింది. సాయం సంధ్య వేళ ఉదయభానుడు కనుమరుగవుతుండగా యల్లమ్మ అవ్వ నామ స్మరణతో కోసిగి కొండలు మారుమ్రోగాయి.. ముందుగా సాంప్రదాయ ప్రకారం దొర ఇంటి నుండి పూర్ణకుంభం మేళతాళాలతో రాగా అర్చకులు ఆ కుంభాన్ని స్వీకరించి యల్లమ్మకు పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో రథాన్ని లాగారు. అశేష జనవాహిని జయ జయ ధ్వనులు పలుకుచుండగా ఆనందోత్సవాల మద్య భక్తులు అరటి పండ్లును రథంపై వేస్తుండగా వంద మీటర్ల వరకు రథంను భక్తులు లాగి తిరిగి యధాస్థానంలో రథాన్ని ఉంచారు. ఈ సందర్భంగా అవ్వను దర్శించుకోవడానికి భక్త జనం పోటేత్తారు. దీంతో ఎటు చూసినా భక్త జనమే..జనమే.. ఎక్కడ లేని ప్రజలు ఈ రథోత్సవానికి తరలి వచ్చారు..దీంతో గ్రామం యల్లమ్మ భక్తులతో కిక్కిరిసి పోయింది.. ఈ రథోత్సవంకు మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున ఆయన కుమారుడు, రాష్ట్ర వైకాపా నాయకులు ప్రదీప్‌రెడ్డి, మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.. వీరితో పాటు కోసిగి మండల నాయకులు పాల్గొన్నారు. వీరి రాకాతో టిడిపి కార్యకర్తలు ఈలల వేసుకుంటూ రథోత్సవానికి వచ్చారు..అలాగే వైయస్సార్‌సిపి నుండి ఎంఎల్ఏ తనయుడు ప్రదీప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డిలను కూడా వైకాపా కార్యకర్తలు సంబరం చేసుకుంటూ రథోత్సవానికి తీసుకొచ్చారు..అయితే ఇరు వర్గాల మధ్య ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆదోని డిఎస్‌పి సీతారామయ్య నేతృత్వంలో సిఐ ప్రసాద్, విజయలక్ష్మి, ఎస్ఐలు సతీష్‌కుమార్, నరేంద్రకుమార్‌రెడ్డి, కృష్ణమూర్తిలు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. రథోత్సవంకు పాల్గొన్న భక్తులు కల్లుతో, ఉప్పు, గుగ్గిళ్లతో రేణుకా యల్లమ్మవ్వకు నైవేద్యం సమర్పించుకోవడం విశేషం..

**రేణుకా ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు:**

కోసిగిలో జరుగుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ రథోత్సవం సందర్భంగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున ఆయన తనయుడు ప్రదీప్‌రెడ్డి, మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డితో కలసి శ్రీ రేణుకా ఎల్లమాంబను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.. ఎంపీపీ లవకుశ ఈరన్న, సర్పంచ్ అయ్యమ్మ, బెట్టన్నగౌడ్, మాణిక్యరాజు, బుల్లి నరసింహులు, హోళగుంద కోసిగయ్య, దళవాయి మంగమ్మ, భీమక్క, తదితర ముఖ్య నాయకులతో కలసి ప్రదీప్‌రెడ్డి ఎల్లమ్మదేవిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు..



## నల్లమల అడవులో...

## పెద్దపులి, చిరుత పులుల.. మనుగడ ప్రశ్నార్థకం..!

: రోడ్డు ప్రమాదాలలో మృతుఘోష పడుతున్న చిరుత పులులు
: ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్‌లో వరుసగా వన్యప్రానులు విలవిల
: దాహర్తీ తీర్చుకునేందుకు జనసంచారంలోకి వన్యప్రానులు
: తల్లిపులి ఆచూకి కనుమరుగైన రోజు నుంచి ఈనాటి వరకు మృత్యుఘోషనే
: నాగార్జునసాగర్, శ్రీశైలం, గుండ్లబ్రమేశ్వర ప్రాంతాలలో ఉచ్చులతో వేట
: మళ్లీ మొదలైన నాటుతుపాకులతో వన్యప్రానుల వేట..!?

*ఆత్మకూరు ప్రభాతవార్త:*



ఫైల్‌పోటో

శ్రీశైలం, నాగార్జునసాగర్ పెద్ద పులులు అభయారణ్యానికి నిలయంగా గాంచిన నల్లమల అడవులో పెద్దపులి, చిరుతు పులుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. వేసవి కాలంలో వన్యప్రానులు దాహర్తీనీ తీర్చుకునేందుకు అడవి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో జనసంచారంలోకి వన్యప్రానులు వెళ్తున్నట్లు గ్రామీణ ప్రాంతా ప్రజల సమాచారం. ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్‌లో వరుసగా వన్యప్రానులు మృత్యువాత పడుతూ రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వన్యప్రానుల మృతికి కారణాలైన వాహనాలను సీజ్ చేశారా. లేక చట్టాలను నీర్వర్యం చేస్తూ చేతులు దులుపుకుంటున్న అటవీశాఖ అధికారుల తీరుపై .. ప్రత్యేక కథనం.

• వివరాలు 2లో




## ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి29, ప్రభాతవార్త:** ఆదోని పట్టణం లోని నల్లగేట్ వద్ద ఎల్‌సీ గేట్ నం.495/8/9 వద్ద ఆదోని ప్టణానికి చెందిన బోయ పెద్ద నాగప్ప(77) గురువారం రైల్వే ట్రాక్ దాటుతుండగా అటుగా వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో వృద్ధుడు బోయ పెద్ద నాగప్ప కాళ్లు విరిగి పోయాయి. తలకు చతులకు రక్త గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి వినికిడి లోపం ఉండడం రైలు ను గమనించకపోవడంతో ప్రమాదం జరిగి ఉంటుందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఆర్.సాయి సర్వేశ్వరరావు తెలిపా రు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రైవేటు ఆస్పత్రులకు ఇష్టారాజ్యంగా అనుమతులిస్తున్న అధికారులు

– రోగులను జలగల్లా పీడిస్తున్న వైనం... పట్టించుకోని అధికారులు



**నంద్యాల, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** నంద్యాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆస్పత్రులకు అధికారులు ఇస్టారాజ్యంగా అనుమతులిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు ఆరోపించారు. నంద్యాల సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ నంద్యాలలో రోజురోజుకు పుట్టుగొడుగుల్లా ప్రైవేటు ఆస్పత్రులు పుట్టుకొస్తున్నాయని ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకున్నా ఇష్టమొచ్చినట్లు అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. ఆస్పత్రుల యాజమాన్యాలు అరకొర వసతులు ఏర్పాటు చేసుకుని ఇష్టారాజ్యంగా ప్రజల నుండి ఫీజుల రూపంలో వసూలు చేస్తూ జలగల్లా పీడిస్తున్నారన్నారు. పార్కింగ్ సౌకర్యం, ల్యాబ్‌లు, అవసరమైన పరికరాలు లేకుండా ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారని నిర్వహణ పేరుతో వేలాది రూపాయాలు రోగుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆస్పత్రుల యాజమన్యాల మామూళ్లకు అలవా టుపడ్డ అధికారులు ఇస్టారాజ్యంగా దోపిడికి పాల్పడుతున్నా పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆస్పత్రుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణు, నాయకులు ఎర్రిస్వామి, చరణ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు



**ప్యాపిలి ఫిబ్రవరి29(ప్రభాతవార్త):** ప్యాపిలి సర్కిల్ పరిధిలోని జలదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో దొంగతనం చేసిన వడ్డె సుబ్రమణ్యం అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్యాపిలి సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. జలదుర్గం పోలీసుస్టేషన్‌లో గురువారం దొంగతనాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలదుర్గం, కోవెలకుంట్ల పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన రెండు దొంగతనాలు చేసిన బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన వడ్డేసు బ్రమణ్యం అనే వ్యక్తిని రామక్రిష్ణాపురం బస్టాండ్ వద్ద అరెస్టు చేసి అతని నుండి ఏడున్నర తులాల బంగారు నగలు, 23 తులాల వెండి పట్టీలను, ఒక పల్సర్ మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అరెస్టు చేసిన వ్యక్తిని కోర్టుకు హాజరు పర్చగా రిమాండ్‌కు పంపారని,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి



**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 29,ప్రభాతవార్త:**మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త జంగం చెన్న వీరన్నస్వామి(45)అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు.వీరన్నస్వామి గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండేవాడు.అయితే కోలుకోలేక మృతిచెందిననట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.టిడిపి కార్యకర్త మృతిపట్ల టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహ న్‌రెడ్డిలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.వీరన్నస్వామి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని తిక్కారెడ్డి పేర్కొన్నారు.

## భారత్‌ను సూపర్ పవర్‌గా చేయడమే బిజెపి లక్ష్యం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** భారత్‌ను సూపర్ పవర్‌గా చేయడమే బిజెపి లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజాపోరు యాత్ర కార్యక్రమంలో నగరూరు మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పాలించిన రోజులన్నీ స్కామ్‌లే తప్పా అభివృద్ధి లేదని బిజెపి హయాంలో అన్ని స్కీంలేనన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి జరిగితే బిజెపి పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమన్నారు.భారత్‌ను సూపర్ పవర్‌గా చేసి భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. దేశ ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని అందరి భావజాలాలతో ఐక్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

## పార్టీ మారితే కడుపుమీద కొడతారా?



**చాగలమర్రి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** నాయకులు, ప్రజలు పార్టీలు మారినంత మాత్రాన వారి కడుపుమీద కొట్టె నీచ సంస్కృతి భూమా కుటుంబానికి లేదని తాలూక యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ముత్యాలపాడు బస్టాండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లాలు బైక్ గ్యారేజ్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లాలు అనే వ్యక్తి టిడిపిలో చేరారని ఆయన దుకాణాన్ని వైసీపీ నాయకులు ఖాళీ చేయించారన్నారు. వీరికి పోయే కాలం దగ్గరలో ఉందని రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనో ప్రజలకు చేసింది ఏమి లేదని కేవలం టిడిపి నాయకులు, కార్యకర్తలపై రౌడీయిజం, గుండాయిజం కేసులు పెట్టారు తప్పా వారు చేసింది ఏమిలేదనా న్నరు. రాబోయే రోజులు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పెందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రజలకు మీరు చేసిన మేలు ఏమిటో రెండున్నర సంవత్సరాల్లో భూమా అఖిల ప్రియ చేసిన మేలును వివరించేందుకు డిబెట్‌కు సిద్దంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరపడుతున్నాయని ముద్దులు పెట్టి ఓట్లు దండుకునేందుకు వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. గతంలో ఏవరు అభివృద్ధి చేశారో చేస్తారో వారికి ఓటు వేయాలన్నారు. చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా వస్తేనే యువతకు, ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష, టిడిపి నాయకులు కొలిమి ఉశేన్‌వలి, కొలిమి షరీఫ్, జట్టి నాగరాజు, సుధాకర్, చిన్న నరసింహారెడ్డి మౌలాలి, హానీఫ్, నరసింహులు, కె రమేష్, బషీర్, ఓబులేసు, టైలర్ ఖాదర్, టైలర్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల అడవులో... పెద్దపులి, చిరుత పులులు.. మనుగడ ప్రశ్నార్థకం..!

**ఆత్మకూరు ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ఎన్ఎస్‌టిఆర్ పరిధిలో పెద్దపులుల అభయారణ్యంలో వేసవి కాలంలో గత సంవత్సరం నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 4పెద్దపులులు, 6 చిరుత పులులు మృతి చెందిన సంఘటనలు ఉన్నట్లు అటవీశాఖ అధికారుల ఘణంకాలు తెలుపుతున్నాయి. గత సంవత్స రంలో ఆత్మకూరు రేంజ్ గుమ్మడాపురం గ్రామ సమీపంలో తల్లిపులి మనుగడ ప్రశ్నార్థకంగానే మిగిలిందని చెప్పవచ్చు. ఆ పులి ఆచూకి నేటికి అటవీశాఖ అధికారులకు అంతు చిక్కలేదు. వెలుగోడు రేంజ్‌లో ఓ పెద్దపులి ఉచ్చులో పడి మృతి చెందిన సంఘటన అధికారులందరికి తెలసిందే. శ్రీశైలం శిఖరం, హటకేశ్వరం సమీపాలలో రోడ్డు ప్రమాదంలో ఓ పెద్దపులి రెండు చిరుత పులి పిల్లలు మృత్యుఘోష పడ్డాయి. బైర్లూటి నాగులూటి రేంజ్‌ల రెండు సరిహద్దులో కర్నూలు – గుంటూరు జాతీయ రహాదారిపై బైర్లూటి చెక పోస్టు సమీపంలో రోడ్డు దాడుతున్న ఓ చిరుత పులిని ఆర్‌టిసి బస్సు డికొట్టి అక్కడిక్కడే మృతి చెందింది. గత సంవత్సర కాలం నుంచి నల్లమల అడవులో పెద్దపు లులు, చిరుత పులులు పదుల సంఖ్యలో మృతి చెందవచ్చని వన్యప్రానుల ప్రేమికులు వాపోతున్నారు. ప్రస్తుతం వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో నల్లమల అడవిలో నీటి కుంటలు, సాసర్ పీట్స్‌లో నీళ్ళు నిల్వలేక ప్రతి రోజు వన్యప్రానులు రైతుల కంట గ్రామీణ ప్రాంత ప్రజలకు కనిపిస్తునే ఉన్నాయి.

**ఉచ్చులను తొలగించడంలో విఫలమైన అటవీశాఖ అధికారులు...** గడిచిన సంవత్సరంలో వన్యప్రానుల వేటగాళ్లు నల్లమల అటవీ ప్రాంతంలో తరుచుగా వన్యప్రానులను వేటాడుతునే ఉన్నారు. ఉచ్చులను వేస్తూ నీటి ప్రవహిత ప్రాంతాలలో వన్యప్రానులను వేటా కొనసాగించి వాటిని మాంసంను జోరుగా విక్రయాలు కొనసాగిస్తున్నారు. 24గంటలు విధులు నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు ఉచ్చులను తొలగించదంలో విఫలం మైయ్యారని చెప్పవచ్చు. నాగులూటి, బైర్లూటి, వెలుగోడు, శ్రీశైలం, ఆత్మకూరు రేంజ్‌లలో తరుచుగా వన్యప్రానుల వేట కొనసాగుతునే ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గుసగుసలు మొదలైయ్యాయి. మరో వైపు వన్యప్రానులను వేటగాళ్ళను నామమాత్రంగా పట్టుకొని కేసులు పెట్టారే తప్పా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అవగాహన కల్పించడంలో విఫలం మైయ్యారని చెప్పవచ్చు.

**నాటుతుపాకులతో వన్యప్రానుల వేట...?** అటవీకి సమీపంలోని పలు గ్రామీణ ప్రాంతాలలో వన్యప్రానుల స్మగ్లరులు నాటుతుపాకులతో రాత్రి వేళ సమయంలో వన్యప్రానుల వేటను కొనసాగిస్తున్నట్లు వన్యప్రానిప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని ఏదో ఒక గ్రామంలో వన్యప్రానుల మాంసం విక్రయాలు ఉపందుకున్నాయి. కిలో వందలో మార్కెట్‌లో పలుకుతుంది. చుట్టు బేసు క్యాంపులు, స్ట్రైకింగ్ పోర్సు, మొబైల్ టీమ్‌లు ఉన్నప్పటికి రేంజ్ అధికారుల కొరత అధికంగా ఉండడంతో నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానులను నాటుతుపాకులతో వేట కొనసాగించడానికి అనుకూలంగా మలుచుకున్నారని ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైన్నప్పటికి వరుసగా జరుగుతున్న వన్యప్రానుల ప్రమాదాలలో పెద్దపులి, చిరుత పులులను కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు నిర్లక్ష్య దోరణితో విందులు, చిందులు వేస్తూ విధులు నిర్వహిస్తున్న కొంత మంది సిబ్బందిపై నిఘా ఉంచడంలో అటవీశాఖ విజులెన్సు అధికారులు విఫలమైయ్యారని చెప్పవచ్చు.

## ఇంటర్.. హంటర్..!

(మొదటి పేజీ తరువాయి ) : రావడంతో అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు..

**హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు:**

కళాశాలలో ఫీజులు చెల్లించలేదంటూ హాల్ టికెట్లు ఇవ్వడం లేదని విద్యార్థులు బాధ పడాల్సిన అవసరం లేదు.. హాల్ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుందని ఆర్ఐవో గురువయ్యశెట్టి తెలుపుతున్నారు..ఈ హాల్ టిక్కెట్ పైన కళాశాల ప్రిన్సిపల్ సంతకం లేకున్నప్పటికి పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు.. గతంలో కొన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల విద్యార్థుల నుంచి ఫీజులు కట్టలేదని, హాల్ టికెట్లు ఇవ్వం అనే వేధింపులు ఉండేవి..కొత్త విధానంతో ఈ కష్టాలు తప్పాయి..75 శాతం హాజరు ఉండే విద్యార్థుల హాల్ టికెట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో ఉంచారు. అంతకంటే తక్కువ హాజరు శాతం ఉన్న విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్‌కు కాండోనేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది..ఫీజు డీడీ రూపంలో చెల్లించి ఆర్వో కార్యాలయంలో అందిస్తే హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి..సైన్సు గ్రూప్ వారికి 60 శాతం కంటే తక్కువ హాజరు ఉంటే పరీక్షకు అనుమతించరు. ఆర్ట్స్ గ్రూప్ వారికి ఆ పరిమితి లేక పోయినా ద్వితీయ సంవత్సరం నుంచి ప్రైవేట్ విద్యార్థులుగా పరిగణిస్తారు. వారికి ప్రభుత్వం నుంచి ఏలాంటి సదుపాయాలు దక్కవనే మార్గదర్శక సూత్రాలను ఇంటర్ బోర్డు ప్రవేశ పెట్టింది..

**సీసీ కెమెరాల నిఘా:** గతంలో సమస్యాత్మక కేంద్రాలలో మాత్రమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేవారు.. ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 5 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. గూడూరు, క్రిష్ణగిరి, దేవనకొండలతో పాటు మరో రెండు పరీక్ష కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు..వీటిలో మాత్రమే ప్రతి గదిలోనూ సీసీ కెమెరా ఉంటుంది..అయితే ఈ సారి పరీక్ష జరుగుతున్న ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసారు..సీసీ కెమెరాల లైవ్ పుటేజీలను జిల్లా అధికారులతో పాటు ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు, ప్రభుత్వం చూసే విధంగా ఏర్పాటు చేసారు. విద్యార్థులు చూచి రాతలకు పాల్పడినా, పేపర్లు మార్చుకున్నా, స్లిప్‌లు తీసుకువచ్చినా సీసీ కెమెరాలు వెంటనే పట్టించే అవకాశం ఉంది..అదే జరిగితే విద్యార్థులపై మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు..

**అధికారులపై కూడా పక్కాగా నిఘా:** పరీక్ష కేంద్రాల్లో ఇప్పటికే ఇన్విజిలేటర్లు, తనిఖీ అధికారుల నియామకం పూర్తయింది..కేంద్రాల్లో తాగునీరు, బెంచీలు, విద్యుత్ వసతి కల్పించారు. ఎక్కడైనా బెంచీలు సరిపోకపోతే ఇతర కళాశాలలు, పాఠశాలల నుంచి తీసుకొచ్చేందుకు అనుమతిచ్చారు. వరండాలు, ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు. ఇన్విజిలేటర్లు ఏ రోజు కేంద్రానికి వెళ్లాలనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తారు. గతంలో ఇన్విజిలేటర్ పరీక్ష కేంద్రంలో ఫోన్ వినియోగించుకునే సౌకర్యం ఉండేది..కానీ ఛీఫ్, డిపార్టుమెంట్ ఆఫీసర్ వద్ద మినహా మిగిలిన వారికి ఆ సదుపాయం లేదు.. ఎవరైనా పరీక్ష పరిశీలకులు సెల్ తీసుకొస్తే స్విచ్ఛాఫ్ చేసి సంబందింత అధికారికి ఇచ్చి లోపలికి వెళ్లాలి. సెల్‌ఫోన్‌తో పరీక్ష కేంద్రంలో కనిపిస్తే వెంటనే సస్పెండ్ చేయాలని కఠినమైన ఆదేశాలు ఉన్నాయి..

## తులసి లాంటి నాయకుడు..దొరకడం మా అదృష్టం..!

(మొదటి పేజీ తరువాయి ) : ఊరేగింపుతో గనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిద్ధార్థ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలుపరచడాని, వాటిని స్థానిక గ్రా నాయకులు ప్రజలకు అందేలా కృషి చేశారన్నారు. తులసితో పాటు వైకాపా నాయకులు సర్వేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఉషారాణి వారి కుటుంబం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వారికి నాయకత్వ లక్షణాలు ఉన్నాయన్నారు. మీ సేవలు గ్రామస్థాయికే పరిమితంగాకుండా మండలస్థాయికి విస్తరిస్తే మిగతా ఆ్రమాలతోపాటు మండల అభివృద్ధి చెందుతుందన్నునరు. నా నష్టకష్టాలలో నా కుటుంబంలో భాగంగా తమ్మిదల కుటుంబం వెన్నంటి ఉందన్ననరు. సీఎం జగన్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్నాడని సీఎంగా జగన్‌ను కొనసాగాలని, దానికి మనమంతా కట్టుబడి ఉండాలన్ననరు. అదేవిధంగా ఎమ్మెల్యేగా సమన్వయకర్త దారా సుధీర్‌ను, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాష్ట్రంలో అభివృద్ధిలో రెండో పులివెందులలాగా నందికొట్కూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని సిద్ధార్థ హామీ ఇచ్చారు. అంతకముందు గ్రామంలో వడ్డేపేట, ఎసీ కాలనీలో సీసీ రోడ్లు, రైతుల పొలాలకు వెళ్లే రహదారులను సిద్ధార్థ, పోచ బ్రహ్మానందరెడ్డిలు ప్రారంభించారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన పక్కా గృహాల రిజిస్ట్రేషన్ ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సర్వేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఛైర్మన్‌దాసి సుధాకర్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నబీరసూల్, తమ్మిదల చిన్నపుల్లారెడ్డి, యల్లారెడ్డి, రామభూపాల్‌రెడ్డి, కరీం, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కునుకుంట్ల గ్రామంలో భూ పంపిణి

– రైతు భరోసా, హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం : ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అవుకు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కునుకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాలను గురువారం బనగానపల్లె నియోజకవర్గ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా కునుకుంట్ల గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి భూ పంపిణి కార్యక్రమంలో భాగంగా యజమాన్య హక్కుల పత్రాలు అందించడం జరిగింది. ఈసందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కులాలకు, మతాలకు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిలబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని అందులో భాగంగానే కునుకుంట్ల గ్రామంలో పేదలకు భూ పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో తాను మొదటిసారిగా శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో రెండు సార్లు భూ పంపిణి కార్యక్రమం చేపట్టి అనేక మంది లబ్దిదారులకు భూ పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అవుకు మండల కన్వీనరు కాటసాని తిరుపాల్‌రెడ్డి, కునుకుంట్ల గ్రామ వైసీపీ నాయకులు పురుశోత్తమ్‌నాయుడు, ఎంపిటిసి ప్రత్యూష, అవుకు తహాశీల్దార్ భాస్కర్,డిటి ప్రసాద్‌బాబు, పిహెచ్‌సి సెంటర్ డా.వినోద్‌కుమార్, డా.యమునా, కార్యకర్తలు, ప్రజలు, వాలంటీర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దిశ దశ లేని మంగలగిరి ఎజెండా సభ

– మతిభ్రమించి మాట్లాడుతున్న పవన్ –గంగుల



**చాగలమర్రి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జనసేన కలయికతో మంగళగిరిలో జరిగిన జెండా సభ అట్లర్‌ప్లాప్ అయిందని, ఆ సభకు దిశ దశ నిర్దేశ్యం ఏమైనా ఉన్నాయని అని అందుకే ఆ సభ అట్టర్‌ప్లాప్ అయిందని ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేం ద్రారెడ్డిలు విమర్శించారు. గురువారం చాగలమర్రిలోని వినాయకనగర్‌లో రాష్ట్ర వైసీపీ సేవాదల్ కార్యదర్శి కుందూరు వెంకటరమణ సోదరుడు చిన్న వెంకటరమణ కుమార్తె చరితా, బాలకొండయ్యల రిసెప్షన్ కార్యక్రమానికి వారు హాజరయా ్యరు. ఈసందర్భంగా నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జేసిఎస్ కో–ఆర్డినేటర్ షేక్ బాబులాల్ అస్వస్థతకు గురయ్యారని తెలియడంతో ఆయనను పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి అక్కడే విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి కలయికను అట్టహాసంగా జరిపి పాలకపక్షానికి దీటుగా నిలబడాలని మంగలగిరిలో జెండా సభను నిర్వహించారు. ఈసభలో జనసేన అధినేత పవన్ మతిభ్రమించి అసభ్యపదజాలంతో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అదే పవన్ కళ్యాణ్‌ను గతంలో పరిటాల రవి గుండు గీయించిన సంఘటనలు మరిచిపోయారా అన్నారు. ఈయన మాట్లాడుతుండగా ఒకానొకదశలో చంద్రబాబు అవాక్కయ్యారని తెలిపారు. పార్టీ అధ్యక్ష హోదాలో హుందాతనంగా మాట్లాడిల్సింది పోయా ప్రజాసభలో ఇలాంటి మాటలు సరికావన్నారు. అందుకే ప్రజలు మహిళలు చెప్పులు, రాళ్ల విసిరిన సంఘటన చోటుచేసుకుందన్నారు. రాష్ట్రం విడిపోయిన మొదటి ముఖ్యమంత్రిగా చేసిన ఘనత ప్రతిపక్షంగా ఉండగా ఏమిచేశారే తెలియాల్సింది పోయి ప్రభుత్వం అమలుచేస్తున్న మద్యం విధానంపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన మాటలు వింటుంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలను మద్యానికి బానిసలుగా చేసిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు అసత్య అరోపణలు తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన కళ్లబొల్లి మాటలు చెప్పి అందలం ఎక్కాలని చూస్తున్నారని ఆలాంటి వ్యక్తుకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. మంగళిగిరి సభలో ప్రజలకు అందించిన సిక్స్‌ప్యాక్‌తో కూడిన ప్యాకెట్లలో ఏమి వస్తువులున్నాయో చూడాలని ఏద్దేవా చేశారు. ఈసభకు 6 లక్షల మంది కాదుగదా 50 వేల మంది కూడ హాజరకాలేదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం మొదటి సభకు 4 లక్షల మందికి పైగా హాజరయ్యారని రెండవ సభకు 6 లక్షల మందికి పైగా హాజరయ్యారని, మూడవ సిద్ధం సభ రాప్తాడుకు 12 లక్షల మంది హాజరయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి జరిగి ఉంటేనే తిరిగి తనను ఆశీర్వదించాలని ప్రతి సభలో ముఖ్యమంత్రి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇప్పటి నవరత్నాలతో పాటు మరో 90 నవరత్నాలు కూడ రాష్ట్ర ప్రజలకు అందించామన్నారు. ఈసంక్షేమ పథకాలు అందించాం కనుకనే తిరిగి ప్రజల్లోకి ఓటువేయమని వెళ్లడం జరుగుతుందన్నారు. టిడిపి జనసేన ఈఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోవడం ఖాయమన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అధికార పార్టీని వదలి ఏ కార్యకర్త వెళ్లలేదని ఏవరో ప్రజలు వెళ్లితో భూతద్దంలో చూపడం సమోసాలు, టీలు ఇచ్చిన తెలుగుదేశం కండువాలు కప్పి తెలుగుదేశంలో పార్టీలో వైసీపీ వారు చేరుతున్నారని పత్రికల్లో రాయించుకుంటున్నారన్నారు. టిడిపిలో చేరుతున్నవారు ఎంత పెద్ద నాయకులో అందరికి తెలుసన్నారు. ఏవరి పాలనలో తాలుకలో ఎంత అభివృద్ధి జరిగిందో డిబెట్‌కు సిద్దమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరభద్రుడు, కన్వీనరు కుమార్‌రెడ్డి, ఎంపిటిసి పత్తినారాయణ, గణేష్‌రెడ్డి, శేషు రమేష్, సర్పంచ్ గోవిందయ్య, ఉప సర్పంచ్ మహమ్మద్ సోహెల్, ఖాదర్ బాష, రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలంటే బిజెపికే సాధ్యం

– ఆశీర్వదించండి గుజరాత్, యూపి లా అభివృద్ధి చేసి చూపిస్తాం



**నంద్యాల, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే మీ ఆస్తులకు వారసుడు జగన్‌మోహన్‌రెడ్డి అవు తారని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీర్ అభిరుచి మధు పేర్కొన్నారు. బిజెపి పార్టీ అదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 9 రోజులు ప్రజాపోరుయాత్రకు శ్రీకారం చుట్టారు. నియోజవర్గంలో అన్ని ప్రాంతాల్లో చేపట్టిన ప్రజాపోరు యాత్ర నేటితో ముగిసింది. ఈయాత్రలో బిజెపి చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. నంద్యాల మండలంలోని కానాల, రైతునగర్, నూనెపల్లె బ్రిడ్జి ప్రభుత్వాసుపత్రి సాయిబాబా నగర్ ప్రాంతాల్లో ప్రజాపోరుయాత్ర నిర వ్వహించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని అభిరుచి మధు పేర్కొన్నారు.రాష్ట్రంలో బిజెపిని ఆశీర్వదిస్తే గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లా అభివృద్ధి చేసిచూపిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వంలో యూరియా, డిఎపి ధరలు రైతులకు అందుబాటు ధరలోకి తెచ్చారనా న్నరు. బనగానపల్లెలో కృషి విజ్ఞా న కేంద్రం ఏర్పాటు బిజెపికే దక్కుతుందన్నారు. ఈసందే ఎమ్మెల్యే మాకొద్దని ఒక ఓటరు లెటర్ ద్వారా అభిప్రాయం చెప్పారన్నారు. విశ్వకర్మ యోజన పథకం చేతి వృత్తుల వారి కోసం బిజెపి ప్రభుత్వం క్యాలెండర్లు ముద్రిస్తే నంద్యాలలోని వైసీపీ ఇంచార్జీలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలంటూ బిజెపి క్యాలెండర్‌ను చూపిస్తున్నారన్నారు. ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మీరెడ్డి, మేడా మురళీధర్, రమణారెడ్డి మోహన్‌రెడ్డి, గురుబ్రహ్మ, రామకృష్ణారెడ్డి, స్వాతి, అరుణ, వాణి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె బాద్‌షా.. ఎవరు..!?

(మొదటి పేజీ తరువాయి ) :

**కొలిమిగుండ్ల మండలంపై గురి పెట్టిన బీసీ:**

పోగొట్టుకున్న చోటే వెతుక్కోవాలన్న సామేతను గుర్తు చేసుకుంటూ .. గత ఎన్నికల్లో తన ఓటమికి కీలక పాత్ర పోషించిన కొలిమిగుండ్ల మండలంపై మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి ప్రస్తుతం ప్రత్యేక దృష్టి సారి ంచారు. గత 2019ఎన్నికలకు ముందు రామ్‌కో సిమెంటు పరిశ్రమతో సుమారు 1500మంది రైతులకు రూ.32కోట్లు అదనపు పరిహారాన్ని ఇప్పించినా కొలిమిగుండ్ల మండలంలో తనకు ఓట్లు వేయలేదన్న అసంతృప్తి బీసీ జనార్ధనరెడ్డిలో ఉండి పోయింది. 2024ఎన్నికల్లో ఎలాగైనా అన్నిరకాల సానుబూతిలను కూడగటు ్టకొని గట్టెక్కాలని భావిస్తున్నారు. ఇందులో బాగంగానే వైసీపీలో వున్న గ్రూపులు, అసంతృప్తి నేతలే టార్గెట్‌గా బీసీ పావులు కదుపుతున్నారు. దీంతో కొలిమిగుండ్ల మండలంలో గత కొద్ది రోజులుగా తెలుగుదేశం పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. వైసీపీలో మొదటి నుండి రెండు వర్గాలు వుండటం, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒకే వర్గానికే అధిక ప్రాధాన్యత కల్పించారన్న అసంతృప్తి మండలంలోని చాలా గ్రామాల్లో ఉంది. ఇదే తన ప్రధాన అస్త్రంగా భావిస్తున్న బీసీ జనార్ధనరెడ్డి కుదిరితే డైరెక్టుగా లేదా ఇండైరెక్టుగా తనకు సహకరించాలని వైసీపీ నాయకులకు వల వేస్తున్నారు. ఇప్పటికే మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో మాజీ సర్పంచులు, వైస్ సర్పంచ్, వార్డు మెంబర్లను, ఇతర తటస్థులను పెద్ద ఎత్తున తనవైపుకు తిప్పుకున్న బీసీ జనార్ధనరెడ్డి వైసీపీని ఆత్మరక్షణలో పడేశారు. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం డైరెక్ట్, ఇండైరెక్ట్ పాలిటిక్స్‌తో వైసీపీని మరింత ఉక్కిరి బిక్కిరి చేయడానికి మాజీ ఎమ్మెల్యే బీసీ ప్రణాళికలు రూపొందిస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. కొలిమిగుండ్ల మండలంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిపై కార్యకర్తల్లో, ప్రజల్లో నేరుగా అసంతృప్తి లేనప్పటికీ స్థానిక నేతలపై వ్యతిరేకత, గ్రూపు రాజకీయాలతో వైసీపీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎర్రబోతుల కుటుంబంపై వున్న ప్రత్యేక అభిమానంతో క్యాబినెట్ హోదా కలిగిన జడ్పీచైర్మేన్ పదవిని కొలిమిగుండ్ల మండలానికి అందించారు. దీంతో కొలిమిగుండ్ల మండలంలో గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటికన్నా మరింత అధికంగా వస్తుందని భావించిన సగటు వైసీపీ అభిమానికి ప్రస్తుత ం ఆ పరిస్థితులు కనిపించడం లేదన్న ఆవేదన కలుగుతోంది. ఇటీవల ఎర్రబోతుల కుటుంబానికి చెందిన పెట్నికోట, నాయినిపల్లె గ్రామాల సమీప బంధువులు కొందరు తెలుగుదేశంలో చేరడం పట్ల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఇవన్నీ చిన్నచిన్న ఒడిదుడుకులు మాత్రమేనని, ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలే పార్టీకి అండగా నిలుస్తారని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసీపీకి మంచి పట్టున్న కొలిమిగుండ్ల మండలంపై ఎమ్మెల్యే కాటసాని మరింత దృష్టి సారించి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి దూకుడుకు అడ్డుకట్ట వేయాలని వైసీపీ అభిమానులు కోరుతున్నారు. మండలంలో పెద్దాయనగా పెరొందిన ఎర్రబోతుల వెంకటరెడ్డి మరణానంతరం జరిగే మొదటి సాధారణ ఎన్నికలు కావడంతో పలితాలు ఎలావుంటాయోనన్న ఆందోళన వైసీపీ శ్రేణుల్లో నెలకొంది.

బనగానపల్లె మండలంపై ఎమ్మెల్యే కాటసాని పోకస్:– ఆది నుండి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వుండి, మాజీ ఎమ్మెల్యే బీసీ కుటుంబానికి అండగా నిలుస్తున్న బనగానపల్లె మండలంపై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈదఫా ప్రత్యేక పోకస్ పెట్టి ముందుకు వెళుతున్నారు. బీసీ జనార్ధనరెడ్డికి మెజార్టీ అందిస్తున్న బనగానపల్లె మండలంలో 2024ఎన్నికల్లో ఎలాగైనా వైసీపీ పట్టు సాధించేలా పావులు కదుపుతున్నారు. అభివృద్దే ప్రధాన ఎజెండాగా బనగానపల్లె పట్టణం, మండలాన్ని కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారు. పట్టణంలో రోడ్ల వెడలు, రూ.22కోట్లతో 100పడకల ఆసుపత్రి నిర్మాణం బనగానపల్లె చరిత్రలో ఓమైలురాయిగా చెప్పవచ్చు. బనగానపల్లె పట్టణంలో అత్యధికంగా వున్న ముస్లిం ఓటర్లను ఆకర్షించడానికి ఎమ్మెల్యే కాటసాని ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. ఇక్కడ బీసీ జనార్ధనరెడ్డి మెజార్టీని అడ్డుకుంటే సునాయాసంగా విజయం సాధించవచ్చున్నది వైసీపీ లెక్క. దీని కోసం మైనారటీ వర్గాలను తపవైపుకు తుప్పుకోవడంలో ఎమ్మెల్యే కాటసాని కొంత వరకు సఫలీకృతులు అయ్యారన్నది విశ్లేషకుల మాట. ఇక ఓట్ల పరంగా చిన్న మండలాలైన కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో రైతులు అధికంగా వుండటం వలన వైసీపీకి సాంప్రదాయ ఓటు బ్యాంకుతో ఎంతో కొంత వైసీపీకే మెజారిటీ లభించే అవకాశం వుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే విధంగా బనగానపల్లె అసెంబ్లీ గెలుపు ఓటములను శాసించే మరో మండలం అవుకు. ఇక్కడ ప్రస్తుతం వైసీపీ బలంగానే కనిపిస్తున్నా దివంగత నేత చల్లా రామక్రిష్ణారెడ్డి, అయన కుమారుడు చల్లా భగీరథరెడ్డి మరణించడం వైసీపీకి తీరనిలోటు. ఇది చాలదన్నట్టు వారి మరణానంతరం చల్లా కుటుంబం మూడు వర్గాలుగా విడిపోవడం వైసీపీ పార్టీకి తీవ్ర తలనొప్పిగా మారింది. ఇందులో ఏ వర్గం టిడిపికి సహకరిస్తుందోనన్న ఆందోళన వైసీపీలో నెలకొంది. గత 2019ఎన్నికల్లో సైతం అవుకు పట్టణ మెజారటీ ఓటు బ్యాంకును బీసీ జనార్ధనరెడ్డి తన ఖాతాలో వేసుకున్నారు. దీంతో అవుకు మండలంలో సైతం 2024ఎన్నికల్లో అవుకు మండల ప్రజలు ఏపార్టీ వైపు ముగ్గు చూపుతారోనన్న ఆందోళన ఇరు పార్టీల నేతల్లో నెలకొంది. గత ఎన్నికల్లో వైసీపీ సహకరించిన బలమైన నేతలు చల్లా రామక్రిష్ణారెడ్డి, ఎర్రబోతుల వెంకటరెడ్డి, చల్లా భగీరథరెడ్డి మరణించడం వైసీపీకి తీవ్ర నష్టం కలిగించే అంశం. గత ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేసిన మరో సీనియర్ నేత పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధిరెడ్డి వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సహకరించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన టిడిపి తరపున ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారన్న వార్తలు ఊపందుకున్నాయి. ఈనేపథ్యంలో ఎన్నికల అనంతరం వైసీపీకి దూరంగా వున్న ఆయన వైసీపీకి మద్దతు తెలిపే అవకాశం లేదని, ఆయన అనుచర వర్గం పెర్కొంటున్నారు. గెలుపు పట్ల వైసీపీ టిడిపి ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నా, ఎవరికీ గెలుపు అంత ఈజీ కాదన్న మాట సర్వత్రా వ్యక్తమవుతోంది.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయండి



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** మార్చి 3న నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిని జూపాడుబంగ్లా పిహెచ్‌సి వైద్యాధికారి గంగాధర్, సిహెచ్‌ఓ వహాబ్‌లు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం వైద్యసిబ్బందికి, ఆశ కార్యకర్తలకు పల్స్ పోలియో టీకాల పంపిణీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మండల పరిధిలోని మొత్తం పల్స్‌పోలియో కేంద్రాల్లో చిన్నారులకు చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఆ రోజు వేయించని పిల్లల కోసం 4,5 తేదిల్లో వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి చక్రవర్తి, ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసగిరి (లాయరుబాబు) చుట్టు కోవెలకుంట్ల రాజకీయాలు?



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** నాటి పాత నియోజక వర్గం నేటి మండల కేంద్రమైన కోవెలకుంట్లలో ఒక వెలుగు వెలిగిన వ్యక్తి వాసగిరి. అయన గురువు అయిన కర్ర హ్యాట్రిక్ విజయానికి నిరంతము శ్రమించి అలాగే మేజరు గ్రామ పంచాయితీ నాడు మురికి కుంట ఉండే సమయంలో రెండు మార్లు సర్పంచుగా ఒక మారు అయన సతీమణి శోబారాణి సర్పంచు పని చేసి దానిని అందమైన కోవెల గా మార్చిన వ్యక్తి అయనే వాసగిరి సాయికృష్ణ మూర్తి(లాయరుబాబు). పట్టణంలో ఈయకంటు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. బార్య భర్తలు సర్పంచుగా ఉన్న సమయంలో కోవెలకుంట్ల రూపురేఖలే మార్చారు. అలాగే పట్టణంలో ఓటు బ్యాంకు ఉన్న వ్యక్తుల్లో వాసగిరి మొదటి స్థానములో నిలుస్తాడు. అయితే గత సర్పంచు ఎన్నికల్లో సర్పంచు పదవి ఎస్సికి రిజర్వు కావడముతో అయన గత ఎన్నికల్లో తన ప్యానల్‌తో పోటీ చేయలేదు. దానికి కారణము కూడా లేక పోలేదు అంతకు మునుపు కూడా ఎస్సి మహిళకే కేటాయించడముతో అ సమయంలో కాస్త ఇబ్బందులు పడ్డారు. దీనితో గత ఎన్నికల్లో పోటీకి దూరము ఉన్నారు. ఇలాంటి సమయంలో 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బనగానసపల్లె నేతలు వాసగిరి చుట్టు తిరుగుతున్నట్లు సమాచారము, ఎందుకంటే కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న ఓట్లల్లో అదికశాతము ఓటుబ్యాంకు ఉన్న ఏకైన వ్యక్తి ఈయనే కాబట్టి అందుకే ఇటీవల సిట్టింగు నాయకులుతో పాటు మాజీ నాయకులు కూడా వరుస బేటీ అయ్యారు, అయితే కాని ఎవరికి మాట మాత్రము ఇవ్వలేదు. కాని పట్టణంలో వైసిపి కండువ కప్పుకుంటున్నారు అంటు ఈనెల 26న ఒక తేది అటు తర్వాత 29 మరోక తేదిన ప్రచారము చేశారు ఇలాంటి తరుణంలోగత 5 రోజుల క్రితము మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి కూడా వాసగిరి ఇంటి వద్ద కలువడము జరిగింది. ఈబేటీ దాదాపు ఒక గంట పాటు జరిగిన ఎలాంటి క్యార్టి రాలేదు. ఈయన ధ్యేయము ఈ సార్వత్రిక ఎన్నికలు కాదు ఇక రెండు సంవత్సరాల్లో పంచాయితీ ఎన్నికలు రాబోతుండగా ఈ దఫా ఎలాగైన పోటీ చేసి తిరిగి సర్పంచుగా విజయం సాదించి ప్రజలకు సేవ చేయాలన్నదే అయన అంతిమ లక్ష్యం. ఇందు కోసం ఇప్పటినుండే అయన అలోచనలకు పదును పెట్టుతున్నారు. దీనికి తోడు పట్టణంలో ప్రజల్లో ఈయనకు మంచి పట్టుఉంది. అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో తమ వైపు రావాలని వైసిసి అయన వద్దకు రెండు దపాలుగా వెల్లి వచ్చారు. అయితే అయన కొన్ని షరతులు పెట్టినట్లు అందుకు ప్రస్తుతము అందులో ఉన్న కొందరి నాయకులకు మింగుడు పడటములేదనే వాదనలు వినిపిస్తున్నారు. దీనితో మాజీ యంయల్ఎ బిసి కూడా వాసగిరి ఇంటి వద్దకు వెల్లి తన వైపు వస్తే పార్టిలో మీకు సముచిత స్థానము కల్పిస్తామని మాట ఇచ్చినట్లు సమాచారము. ఇలా రెండు పార్టిలకు చెందిన అది నాయకుల వాసగిరి తమ కాదు మావైపు అంటు పిలుస్తున్నారు. చూద్దాం ఈయన ఎవరి వైపు వెల్లుతారో అలాకాకుండా స్వతంత్రముగా ఉంటారో ?అందుకే కోవెలకుంట్ల రాజకీయాలు వాసగిరి చుట్టు తిరుగుతున్నాయని చెప్పక తప్పదు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



**సూగూరు(మంత్రాలయం), ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పసరని మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లచ్చప్ప అన్నారు. గురువారం పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బెల్‌షజర్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం లచ్చప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పాఠశాల విధ్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. బెల్‌షజర్ దంపతులకు దుశ్శాలువా, పూలమాల వేసి సత్కరించారు. ఈ ఎసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో బెల్‌షజర్‌కు భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర, శ్రీనివాసులు, తిమ్మప్ప, ధనవర్ధన్, రాజశేఖర్, రామాంజినేయులు, రాఘవేంద్ర, బాలరాజు, మెహబూబ్, లక్ష్మిదేవి, సోనా తదితరులు పాల్గొన్నారు.

## బంగారు హారం విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి29, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రకు గురువారంనాడు చిలకలూరిపేట వాస్తవ్యులు ఎన్. రమేష్ బాబు, కోటేశ్వరరావు దంపతులు ఒక బంగారు హారం(రాళ్లతో కూడిన)బంగారు కమ్మలు(రాళ్లతో కూడిన)నవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు ఈ బంగారు అభరణాలను అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు పి. ఉమానాగేశ్వరశాస్త్రి, అమ్మవారి ఆలయం ఇన్స్‌పేక్టర్ కె. మల్లికార్జునలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లడుతూ 79గ్రాముల బరువు గల బంగారు హారాన్ని మరియు 8గ్రాముల బరువు గల బంగారు కమ్మలను తయారు చేయించనట్లు తెలిపారు. ఈ సమర్పణ అనంతరం దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## గాడిచర్ల హారిసర్వోత్తమరావు సేవలు మరువలేనివి



**వెలుగోడు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** దేశానికి గాడిచర్ల హారిసర్వోత్తమరావు సేవలు మరువలేనివని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా. ఎం, ఎఫ్. ఇమ్మాన్యూయెల్ తెలిపారు. గురువారం విద్యార్థులు ర్యాలీ చేసి గ్రంధాలయంలో గ్రంధాలయంలో జరిగిన హారిసర్వోత్తమరావు వర్ధంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా కరస్పాండెంట్, గ్రంధాలయాధికారిణి ఎన్. వి. సుమలత మాట్లాడుతు గ్రంధాలయాలు విజ్ఞాన బండారాలని నిరుద్యోగులు, విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## జాబ్ మేళాలలో 32 మందికి ఉద్యోగావకాశాలు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 29, ప్రసభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రా కళాశాలలో జరిగిన జాబ్‌మేళాలలో 32 మందికి ఉద్యోగావకాశాలకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ డా. ఆర్. సునీత తెలిపారు. గురువారం కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు రకాల బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించాయని ఇందులో 105 మంది ఉద్యోగావకాశాలకు దరఖాస్తు చేసుకొనగా 32 మంది అర్హత సాధించారని, సంస్థ వారు సలహాలు సూచనలు ఇచ్చి దృవీకరణ పత్రాలు అందజేసినట్లుగా ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి అధికారి పి. వి. ప్రతాపరెడ్డి కళాశాల, ఏపిఎస్ఎస్‌డిసి, జిల్లా ఎంప్లాయిమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల ఆలయంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి విగ్రహాలు, కలశ ప్రతిష్టాపన



**గడివేముల, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బొల్లవరం రస్తాలో గల ఎరమల కొండలలో వెలిసిన శ్రీ లక్ష్మి సమేత మాచెర్ల చెన్నకేశవస్వామి విగ్రహాలు, కలశ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గురువారంనాడు ఆలయ అర్చకులు, వేద పండితుల వేద మంత్రోచ్చరణల నడుమన నూతనంగా నిర్మించిన బాల ఆలయంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీలక్ష్మి సమేమత మాచెర్ల చెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామి విగ్రహాలు భిన్నమైనందున, అలాగే ఆలయ గర్భాలయం చిన్నదిగా ఉండడంతో నతన ఆలయ నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, ఆలయ అర్చకులు అందరి సహకారం అందించడంతో నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా మొదటగా బాల ఆలయం నిర్మించి అందులో శ్రీలక్ష్మిసమేత చెన్నకేశవస్వామి ఆంజనేయస్వామి విగ్రహాలు, కలశ స్థాన గావించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు బాల ఆలయంలో పూజలు నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి, చెన్నకేశవయ్య, కమిటీ సభ్యులు సి. విరమణయ్య, ఎల్. రమణారెడ్డి, ఆర్ఐ సంజీవరెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ఆకస్మిక తనిఖీ చేసిన డ్వామా పిడి

–చెక్‌డ్యాంలలో పూడికతీత పనులను చేయించాలి..



**వెల్దుర్తి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త :** మండలంలోని అల్లుగుండు గ్రామంలో జరుగుతున్న ఉపాధిహమీ పనులను డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న చెక్‌డ్యాం పనులను పిడి అమర్‌నాథ్‌రెడ్డి ఏపిఓ రాజునాయక్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్బంగా పిడి మాట్లాడుతూ చెక్‌డ్యాంలో పూడికతీత పనులను బర్డ్ వదిలి మట్టిని వేయాలన్నారు. కూలీల హాజరును ఆన్‌లైన్‌లో వర్క్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఉపాధి ఫీల్డుసిబ్బందికి సూచించారు. పనులు అడిగిన వారికి డిమాండ్ తీసుకొని పనులు కల్పించాలన్నారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో ఎంసిసి సమావేశం నిర్వహించారు. రికార్డులు, వర్క్‌ఫైల్స్‌ను తనిఖీ చేసి ఉపాధి రికార్డులు, జాబ్‌కార్డులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలన్నారు.. ఇప్పటి నుంచి ఫారంఫండ్ గుంతులు బండింగ్ పనులు చేపట్టాలన్నారు. పండ్లతోటలకు సంబంధించి రైతులను గుర్తించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివశంకరప్ప, ఏపిఓ రాజునాయక్, ఇసి, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన టీచర్స్ అసోసియేషన్...రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థనా..?లేక కులోన్మాద సంస్థనా?



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 29, ప్రభాతవార్తః** రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థ కుల పరిశోధన సంస్థగా మారింది. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్‌లాంటి మహోన్నత వ్యక్తిలో కులాన్ని వేదికే మూర్ఖులు రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థలో పనిచేస్తున్నారంటే విద్యారంగం అధోగతిపాలు కాక మరేమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 8వ తరగతి ఫార్మటివ్ అసిసెస్‌మెంట్ సాంఘీకశాస్త్ర పరీక్షలో దళిత నాయకుడు ఏవరంటూ? దానికి సమాధానంగా అంబేద్కర్ పేరును సూచించడం ప్రపంచ జ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించడం కదా ఆయన రాసిన రాజ్యాంగం దళితుల కోసం యావత్ భారత ప్రజలందరి కోసమా? అలోచించాలి. విద్యాపరిశోధన సంస్థలో పనిచేస్తున్న వీరు పొందిన డాక్టరేట్స్ డబ్బులిచ్చి కొన్నవే తప్పా వీరు జ్ఞానం సంపాదించినవి కావు, పరిశోధన సంస్థలో పనిచేస్తున్న వారందరు పైరవీకారులే, రాజకీయ తాబేదార్లే. విద్యా పరిశోధన సంస్థ ఇలాంటి మూర్ఖులకు ఉపాధి కేంద్రంగా మారింది. కులాన్మాదంతో బాబాసాహేబ్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా ప్రశ్నపత్రాన్ని రూపొందిన వారిని అందుకు సహకరించిన ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టరును సస్పెండ్ చేయాలి. బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు రామశేషయ్య, జి భాస్కర్, జి సుధాకర్ జిల్లా విద్యాశాఖాధికారికి విజ్ఞానపత్రాన్ని అందజేశారు.

## అధికారుల తీరుపై మండపడిన కౌన్సిల్ సభ్యులు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** పట్టణంలో పారిశ్యుం పడకేసిందని అలాగే పలు కాలనీలలో నీటి సమస్య ఉందని గత సమావేశంలో కూడ వివరించిన అధికారులు స్పంధించడంలేదని కౌన్సిల్ సభ్యులు మండిపడ్డారు. గురువారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన పురపాలక సంఘం సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి పాలకులు ఆలస్యంగా రావడంతో 12.15 గంటలకు ప్రారంభమైంది. కౌన్సిలర్లు పి. చాంద్‌బాష, అబ్దుల్‌రవూఫ్, లాలు ప్రసాద్, రాదిక, జయలక్ష్మి మాట్లాడుతు మేము సమస్యలు చెబుతున్నామే కాని ఒక్కటి పరిష్కారం కాలేదని, అధికారులు పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని, విధ్యుత్ భాధలు వర్ణణాతీతమని, అలాగే కాలనీలలో కొళాయి గుంతలు ఉన్న స్పంధించడంలేదని వారు ఆరోపించారు. డంప్‌యార్డు వలన పగిడ్యాల రోడ్డులోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో తెలిపిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఎప్పుడు చర్యలు తీసుకుంటారని డిప్యూటి త:హసిల్దార్‌ను అడుగగా ఆమె మౌనం వహించడంతో సభ్యులు అయోమయంలో పడ్డారు. రానున్న వేసవిని దృష్టిలో మంచినీటి, విద్యుత్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. అనంతరం అజెండాలోని పలు అంశాలకు అమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాకల అధికారులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు



**గడివేముల, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శివాలయంలో గురువారం నాడు శివనామస్మరణతో మార్మోగింది. గడివేముల గ్రామంలోని శివాలయంలో గత కొద్ది రోజులుగా శివనామస్మరణలతో మాలలు ధరించి భక్తి పరవశంతో నిష్టగా పూజలతో కొనసాగిన శివస్వాములు ఇరుముడి కట్టుకొని తలపై ఉంచుకొని కాలినడకన శ్రీశైలం భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి బయలుదేరారు. గడివేముల గ్రామ పురవీధులగుండా శివనామస్మరణలతో, భక్తిశ్రద్ధలతో, శివుని స్తుతిస్తూ శివస్వాములు బయలుదేరి వెళ్లారు. స్వాములు 41 రోజులశివదీక్షమాలను ధరించి దీక్షా సమయంలో పూర్తి చేసుకుని శ్రీశైలం మల్లికార్జునస్వామి సన్నిధికి వెళ్తుండడం ఆనందగా ఉందని, కాలినడకన రెండు రోజుల్లో శివయ్య సన్నిధికి చేరుకొని భ్రమరాంబిక సమేత శివయ్యను దర్శించుకుంటామని, అనంతరం పవిత్ర శివమాల విరమణ చేస్తామని శివస్వాములు తెలిపారు.

## విద్యార్థులు మెరుగైన నైపుణ్యాలను అలవర్చుకోవాలి

– ఆర్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ డి.గోపీనాథ్ తులసి



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;** స్థానిక ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉద్యోగాలకు కావాల్సిన నేర్పరితనం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముంబై ఆర్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ డి. గోపీనాథ్ తులసి హాజరయ్యారు. విద్యార్థులకు కావాల్సిన మెళుకువలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సహృదయంతో జవాబులు ఇవ్వడం జరిగింది. ఎప్పుడు మన రూపాయి విలువ అమెరికా డాలర్‌తో సమానమవుతుందో మన రూపాయి విలువ పెరగాలంటే ఏమి చేయాలి, అందరికీ ఒక్కో గమ్యం ఉంటుందని, కానీ అందరికీ ఒకే గమ్యం ఉండాలన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఎంతో సమన్వయంతో సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళిమోహన్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు యుగంధర్‌రెడ్డి, రామకృష్ణ, మధు, జొనాథన్ , రజాక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## లీఫ్‌తో వారి లైఫ్..

:-నాలుగేళ్ల కొకసారి మాత్రమే పుట్టిన రోజులు..



**కోసిగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** 2024 సంవత్సరం లీఫ్ సంవత్సరం..అంటే మనకున్న కాలమానం(క్యాలెండర్) ప్రకారం ఫిబ్రవరి నెలలో 28రోజులకు బదులుగా 29 రోజులు రావడం.. ఇది నాలుగు సంవత్సరాల కొకసారి మాత్రమే వస్తుంది..ఈ రోజున పుట్టిన వారు ఎవరైనా సరే ప్రతి సంవత్సరం పుట్టిన రోజు చేసుకోవడానికి వీలులేని పరిస్థితి ఉంటుంది..లీఫ్ అనేది వారికి లైఫ్ లాంటిదని చెప్పవచ్చు..ఈ తరహాలేనే శుక్రవారం కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో కొంత మంది మహిళ శిశువులకు జన్మనిచ్చారు.. ఈ లీఫ్ సంవత్సరంలో పుట్టిన శిశువుల గురించి నర్సింగ్ అధికారి రాఘవేంద్ర, మెడికల్ అధికారి డాక్టర్ రజితలు తెలిపిన వివరాలు మేరకు.. మండల పరిధిలోని అర్లబండ గ్రామానికి చెందిన రామయ్య భార్య మహాదేవి మగపిల్లవాడి కోసం ఎదురు చూసి ఏడవ కాన్పుగా శుక్రవారం మగ బిడ్డకు ఆసుపత్రిలో పురుడు పోసుకుంది..ఈ బిడ్డ ప్రతి ఏడాది పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేందుకు అవకాశమే లేకుండా పోయింది.. అంతేకాక మాధవరంకు చెందిన రామాంజినేయులు భార్య నాగమల్లి, కామవరంకు చెందిన వీరేష్ భార్య సంధ్యారాణిలు ఇదే రోజు మగ పిల్లలకు జన్మనిచ్చారు. లీఫ్ సంవత్సరంలో పుట్టిన వీరు పెరిగి పెద్దవారైనప్పటికి కూడా నాలుగు సంవత్సరాల కొకసారి మాత్రమే పుట్టిన రోజులు చేసుకోవాల్సి వస్తుంది. తమ స్నేహితులు ప్రతి సంవత్సరం పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటే వీరు మాత్రం ప్రతి ఏడాది చేసుకునేందుకు వీలులేని పరిస్థితి ఉంది. ఒకే రోజు నాలుగు కాన్పులలో నలుగురు పిల్లలు ఈ లీఫ్‌లో పుట్టడం విశేషమంటూ పలువురు చర్చించుకుంటున్నారు. కాగా జిల్లా పరిధిలో ఇంకా ఎంత మంది ఈ లీఫ్ సంవత్సరంలో పుట్టి ఉంటారో..

## లక్ష్మాపురంలో ఇరువర్గాల మధ్యఘర్షణ

**పగిడ్యాల, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో వెలసిన శ్రీచెన్న కేశస్వామి, ఆంజనేయస్వాములవారి దేవాలయ విగ్రహా, ధ్వజశిఖర ప్రతిష్ఠా కార్యక్రమానికిఎంఎల్ఏ తొగురు ఆర్థర్, ఎపి శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గురువారం హజరయ్యారు. ఆలయంలో ఎంఎల్ఏ పూజలు చేసి ఆలయం నుండి బయటకు వస్తున్న నేపథ్యంలో ఆయన అనుచరులు నినాదాలు చేశారు. ఎపి శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆలయంలో పూజలు బయటకు వస్తున్న నేపథ్యంలో ఇరువర్గాల అనుచరుల మధ్య చిలికి చిలికి గాలివానలా మారి దోబులాటతోపాటు ఘర్షణ చోటుచేసుకోకపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఘర్షణను నివారించడంతో సమస్య సద్దుమణగడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

## క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;** క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీహెచ్‌ఓలు బాబురాజు సూచించారు. గురువారం ఆదోనిలోనిలేబర్ కాలనీ మున్సిపల్ పాఠశాలలో హెచ్‌ఎం రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండువారాలపాటు దగ్గు ఉంటే టీబీగా అనుమానించాలన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చన్నారు. ఈబీహెచ్‌వీ సుబ్బమ్మభాయి పాల్గొన్నారు.

## చేతివ్రాత బంగారు భవిష్యత్‌కు బాట

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;** మంచి చేతి వ్రాత కూడా విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తుందని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద్ అన్నారు. గురువారం ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో విద్యార్థులకు సుందర దస్తూరి పోటీలు, పద్యరచన పోటీలను నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వైష్ణవి, మహేశ్వరి, ఉదయ్‌కుమార్, వంశిత, అర్చన, షేక్షావలి, ఈశ్వరి హిమబిందు నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఎం అలీమ్‌సింద్దిఖీ చేతులమీదుగా ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, కోటన్న, లోక్యానాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.



# అన్నిదానాలలో కన్నా విద్యాధానం గొప్పది

పగిడ్యాల, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : అన్నిదానాలలోకన్నా విద్యాధానం గొప్పదనీ నంద్యాల ఎంపి పోచా బ్రంహానందరెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలకు గురువారం హైదరాబాద్ ఆదామ ఇండియా ,నిర్మాణ ఆర్గనైజేషన్ ఆర్థికసహకారంతో లక్ష్మాపురం సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ నుండి లక్ష్మాపరం సురేష్‌రెడ్డి ఇంటివద్ద నండి పైపులైన్ ద్వారా గురుకుల పాఠశాలకు తాగునీటి వసతి కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ నుండి నీటి సరఫరాను ఎంపి పోచా బ్రంహానందరెడ్డి, ఎపిశాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపి పోచా బ్రంహానందరెడ్డి మాట్లాడుతూ గురుకుల బాలికల పాఠశాలలో నెలకొన్న నీటి సమస్య గురించి సిద్ధార్థరెడ్డి తెలిపారనీ, కానీ అంతా స్పందించలేదన్నారు. తప్పనిసరిగా తాగునీటి సమస్యను పరిష్కరించాలనీ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వత్తడితేవడంతో ఆదామ ఇంటియా,నిర్మాణ అర్గనైజేషన్ వారికి చెప్పి శాశ ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలుతీసకోవడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య ఎంత తీవ్రంగా వుందో చూసేదాకా తెలియలేదన్నారు. ఒక్క పూట అన్నంలేకుండా వుండవచ్చునీ ప్రతి జీవరాసికి కూడా నీరు ఎంతో అవసరమన్నారు. నీటిసమస్యతోమీరు బాధపడుతున్నప్పుడు నీటివిలువ మీరు తెలుసుకొని వుంటారనీ, తాగునీటి సమస్య మీకు పరిష్కారం అయింది కావున నీటిని వృధాచేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. గురుకుల బాలికలపాఠశాలలో చదువుతున్న బాలికలు బాగా చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలనా న్నరు. అన్ని దానాలలోకన్నా విద్యాధానం చాలా గొప్పదనీ కావున బాలికల భవిషత్తును దృష్టిలోవుంచుకుని ఉపాధ్యాయ బృందం బాలికలకు బంగారు బాటవేయాలన్నారు. బాలకలు కూడా బాగా చదువుకుని ఉన్నత విద్యావంతురాలుగా రాణించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకునిరావాలనీ ఎంపి పోచా బ్రంహానందరెడ్డి అన్నారు.

**పదిమంది గొప్పగా చెప్పుకునే విధంగా జీవించాలి : ఎపి శాఫ్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి**

పదిమంది గొప్పగా చెప్పుకునే విధంగా జీవించాలనీ ఎపి శాప్ చైర్మెన్ బైరెడి సిద్ధార్థరెడ్డి అన్నారు. రాష్ట్రమఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థినీ విద్యాలర్థుల దశదిశను మార్చి వారికి బంగారు భవిషత్తుకోసం ఎన్నో పథకాలను పెట్టారనీ, కార్పోరేట్ పాఠశాలకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం నాడు – నేడు పథకం కింద పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చివేశారన్నారు. చదవుకుని బాలబాలికలకు అన్నివిధాల వారికి కావలసిన వాటిని పేదధనకి అనేతేడాలేకుండా అందజేసిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి కే దక్కుతుం దన్నారు. సిఎం ను స్ఫూర్తిగాతీసుకుని బాలికలు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలకు చేరుకోవాలన్నారు. ఆదామ ఇండియా, నిర్మాణ ఆర్గనైజేషన్ సమాజ స్పృహతో సమాజ సేవాకార్యక్రమాలు చేపడుతుందనీ తమకు తెలియదనీ, అలా చేయడ అభినందనీయమన్నారు. గురుకుల బాలికలకు తాగునీటి సమస్యను పరిష్కరించడం చాలా సంతోషమన్నారు. తాగు ఒకటి ప్రచారం చేస్తే ప్రతిపక్షంలో ఉన్నవారు మరోలా ప్రచారం చేస్తున్నారన్నారు. సిఎం నిస్వార్థంతో అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుంటే జీర్ణించు కోలేక మంచి పేరువస్తుందనీ భావించిన ప్రతిపక్షం మాత్రం స్వార్థంతో వ్యవహారించడం విడ్డూరమన్నారు. పదిమంచి చెప్పుకునేవిధంగా జీవించాలనీ అలాలేకుంటే సంతోషంగానైనా జీవించడం వల్ల జీవితానికి ఒక సార్థకత వుంటుందనా న్నరు. రాజకీయాలలో పదవి లేకున్నా డబ్బులేకున్నా బతకగలమనీ, డబ్బుకోసం రాజకీయాలతో బతకడంలేదన్నారు. ప్రజలు దగ ్గరకు రాకుంటే వుండలేమనీ, వారి సమస్యలను పరిష్కరించకుంటే వుండలేమనీ ఎపి శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార ్థరెడ్డి అన్నారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ గురుకులంలో 600మంది బాలికలకు తాగునీటి సమస్యతో సతమతమైపోయామనీ, ప్రతినిత్యం నీటిసమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారమనా న్నరు. తీవ్ర



ఇబ్బంది ఎదురైనప్పుడు మాజీ జెడ్పీటి పుల్యాల నాగిరెడ్డి చెప్పినప్పుడు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేసి సమస్యను పరిష్కరించేవారన్నారు. శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ,ఎంపి పోచా బ్రంహానందరెడ్డి దృష్టికి తీసకెళ్లడంతో హైదరాబాద్ ఆదామ ఇండియా, నిర్మాణ ఆర్గనైజేషన్ వారు గురుకుల పాఠశాలకు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పైపులైన్‌ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించిన వారికి పేరుపేరున కృతజ్ఞతలు చెపుతూ కన్నీటిపర్యంతమయ్యారు. అనంతరం శాశ్వత తాగునీటి పరిష్కారం కావడంతోసంతోషం వ్యక్తం చేయడంతో బాలికలు ఒక్కసారిగా హర్షధ్వానాలు చేశారు. పాఠశాల ప్రారంభము నుంచి తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతూ బాలికలు, సిబ్బందివచ్చారు. నేడు పైపు లైన్ ద్వారా నీటిసరఫరా కావడంతో దివినుండి గంగమ్మ భువికి దిగివచ్చినంతగా భావించారు. వారి ముఖాల్లో సంతోషం ఒక్కసారిగి వెల్లివిరిసింది. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలిక పాఠశాల ప్రధాన ద్వారంప్రవేశిస్తున్న ముఖ్య అతిధితులకు యూనిఫారంలో ఉన్న బాలికలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆదామ ఇండియా, నిర్మాణఆర్గనైజర్ అనురాథ, సంస్థ జిఎం సత్యకుమార్, లింగారెడ్డి, నందికొట్కూరు వైకాపా ఇన్‌చార్జ్ డాక్టర్ ధారా సుధీర్, జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, సర్పంచ్ సిరిగిరి సుజాత, సింగిల్ విండో ప్రసిడెంట్ పర్వతరెడ్డిగారి శ్రీనివాసులురెడ్డి, నందికొటూ ్కరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఉస్మాన్‌భాష, కో-ఆప్షన్ సభ్యుడు అస్లాంభాష, పగిడ్యాల సర్పంచ్ పెరుమా శేషన్న,వైకా నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి భారీ షాక్ వైకాపాలో చేరిక



వెలుగోడు,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో టిడిపికి చెందిన 70 కుటుంబాలు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. గురువారం చాంద్‌బాషా,గౌస్‌మొహిద్దీన్,అబ్బాస్‌మియా, పెద్దబాలుడు,శివరాజరావు ఆధ్వర్యంలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోమాన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి కులమ తాలకు, పార్టీలకు అతీతంగా చేరుతున్నాయన్నారు. టిడిపి నాయకు లు మాట్లాడుతు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై టిడిపిని వీడి వైకాపాలో చేరుతున్నట్లుగా ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎం.పి.పి.లాలంరమేష్, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జైపాల్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, నాయకులు పాల్గొన్నారు.

## అటవీశాఖ తీరుపై జేసి అగ్రహం



శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : అటవిశాఖ తీరుపై నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అగ్రహం వ్య క్తం చేసారు.మేము అంతా పనిలేక వచ్చా మా...? సమీక్ష సమావేశం హజరు కాకపోవ డం ఏంటి...? శ్రీశైలం రైంజ్ అధికారి సమావేశంకు ఎందుకు రాలేదు...? అంటూ అటవిశాఖ నాగూలూటి రైంజ్ అధికారిపై మండిపడ్డాడు.శ్రీశైలం రైంజ్ అధికారి మీటింగుకు హాజరుకాకపోతే అనుమతి తీసుకోని ఉండాలి కదా...?తక్షణమే సోకాజ్ నోటిసు జారి చేయాలని ఆర్‌డిఓ దాసును ఆదేశించారు.సాక్షిగణపతి ఆలయం వద్ద టోల్‌గేట్ పెట్టడానికి ఎటు వంటి అనుమతులు ఉన్నాయి ఉంటే వాటిని చూపించాలని నిలదీ శారు.టోల్‌గేట్ పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారని తక్షణమే టోల్‌గేట్‌ను ఈ 11 రోజులు మూసివేయాలని అదేశించారు.భక్తుల నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయకూడదని తెలిపారు.

## వ్యాపారస్తులకు అండగా ఉంటా



బనగానపల్లె,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: నియోజకవర్గంలోని వ్యాపారస్తులకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు చేసుకోవచ్చునని నియోజకవర్గం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సహాకారంతో ప్రభుత్వం యాగంటిపల్లె రహాదారిలో ఇచ్చిన అయిదు సెంట్ల స్థలంలో నిర్మించిన పట్టణ క్లాత్ అసోసియేషన్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైకాపా కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, యం.పి.డి.ఓ.శివరా మయ్య, క్లాత్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవికుమార్, గాదంశెట్టి వేణుగోపాల్, నూకత వెంకటసుబ్బయ్య, ఎన్.ఎస్.ఎం.సుబ్రమణ్యం, నూతక విజయ్‌కుమార్,డాక్టర్.మహ్మద్ హుశ్శేన్, అబ్దుల్‌ఫైజ్,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కోడుమూరు రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



కోడుమూరు,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : మాకిచ్చిన పట్టా దారు పాసు పుస ్తకాలలోని భూములను ఇతరుల ఖాతాలకు మళ్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ 475,477 సరే ్వ నెంబర్ల కింద తమ పెద్దలు 3.99 ఎకరాల భూమి ఇచ్చారని,ఈ భూమికి సంబందించిన పట్టాదారు పాసుపుస్తకాలు కూడా పొందారు. తమ భూములపై తమకు తెలియ కుండా ఇక్కడి రెవెన్యూ అధికారులు 35 సెంట్ల భూమిని వేరే సర్వే నెంబర్ల కింద నమోదు చేశారన్నారు. అదే విధంగాజి. అలీభాష, సులేమాన్,బుడ్డన ్న,మాధవసా ్వమి, చిన్నమాధవసా ్వమి,చిన్న సుంక న్నకు చెందిన భూముల నుంచి రైతులకు తెలియకుండా భూ ముల ను ఇతరులకు అప్పగించా రన్నారు. ఇలా రైతుల ఖాతాల కింద ఉన్న భూములను, మిగులు భూములను కలిపి 2.21 ఎకరాల భూమిని చింతా కృష్ణమూర ్తి పేరు మీద భూమిని అప్పగించారన్నారు. తమ భూములకు ఉన్న సర్వే నెంబర్లను అధికారులే సబ్‌డివిజన్స్ ఏర్పాటు చేసి భూములను మాయం చేశారన్నారు. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరారు. అలాగే తమకు చెందిన సర్వే నెంబర్ల కింద భూముల వివరాలపై పూర ్తి స్థాయిలో విచారణ చేసి మా సరే ్వనెంబర్లను తమకే కేటాయించలని కోరారు. అనంతరం వారు ఈ విషయంపై వినతి పత్రాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు అందజేశారు.

# మున్సుపాల్టిలో శ్వేత పత్రము వ్యవహారము కంచికేనా?





నంద్యాల, పిబ్రవరి 29,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల మున్సుపాల్టిలో స్వపక్షమే విపక్షము అయిన వేళ గత కౌన్సిల్ సమావేశములో పెద్ద ఎత్తున దుమారము రేగిన వేల ఈ కౌన్సిల్‌లో కథ కంచికి పోవమడుతో చైర్మన్ ఊపిరి పీల్చుకున్నారు. నంద్యాల మున్సుపాల్టి లో జనవరి 31న కౌన్సిల్ సమావేశము నిర్వహించారు. ఇందులో మాజీ చైర్మన: దేశం సులోచన చైర్మన్‌ను ఉద్దేశించి పలు ప్రశ్నలు సందించారు. ముఖ్యంగా మున్సుపాల్టిలో టెండర్లకు పిలువకుండా పనులు చేస్తున్నారని అందులో కూడా బారీ అవినీతి జరుగుతుందని అన్నారు. అలాగే పారిశుద్య కార్మికులకు సందించిన విషములో చాలా వివక్ష చూపుతున్నారని మున్సుపాల్టిలో ఎందుకు అంతా గోప్యముగా రహస్యంగా పనులు చేయిస్తున్నారన్నారు. వీటిని అన్నింటిపైన శ్వేతపత్రము 10రోజుల్లో ఇవ్వాలని డిమాండు చేశారు. ఈలాగే కమీషనరు బదలి కావడమయు జరిగింది.దీనికి తోడు మున్సుపాల్టి పరిది ఉన్న సర్వే నెంబరు 2313లోఉన్న భూమి 2.40ఎకరాలు భూమి కబ్జాకు గురి అయిందని అది చైర్మన్ ప్రమేయము లేనిది ఎలా జరుగు తుందని వాదనలు రావడము జరిగింది. దీనికి సొంత మనుషులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని చైర్మన్ అలక పూని కార్యాలయం వైపు చూడలేదు. అలాగే వైసిపి పార్టి నిర్వహించిన సిద్ధం సభకు కూడా దుమ్మాకొటి ్ంటి.ఇలాంటిఒ తరుణంలో ఎమ్మెల్సీ ఇస్సాకు బాష మద్య వర్థిత్వం చేశారని ప్రచారము సాగింది.దీనితో గురువారము కౌన్సిల్ సమవేశము నిర్వహించారు. అయితే అందరూ ఊహించినది ఒకటి అక్కడ జరిగింది మరొకటి.గత కౌన్సిల్ సమావేశము శ్వేత పత్రము కోసం పట్టు పట్టిన మాజీ చైర్మన్ కౌన్సిల్‌లో మౌనము వహించడముతో సభ్యులందరు నివ్వెర పోయారు.ఈ కౌన్సిల్ సభ పూర్తిగా స్వపక్షలోనే విపక్షం అవుతుందని అందరూ కౌన్సిల్ వైపే దృష్టి పెట్టారు.కాని ఏమి జరిగిందో తెలియదు కాని మాజీ చైర్మన్ అడిగిన డిమాండు గాలికి కొట్టుకుని పోయి శ్వేతపత్రము కథ కంచికి పోయిందనే వాదనలు వినిపిస్తున్నాయిసభలో శ్వేత పత్రము వ్యవహారము లేక పోవడము సభలోనే మాజీ చైర్మన్ వెల్లి పోవడముతో అదికారులు చైర్మన్ ఊపిరిపీలుకున్నారు.

## మిడుతూరులో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవం....



మిడుతూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ నూతన ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈనెల 27, 28,29వ తేదీల్లో పై కార్యక్రమాల కోసం సాంప్రదాయబద్ధంగా గణపతి, యాగ, హోమ, గోమాత పూజలు నిర్వహించారు. ముందుగా గురువారం ఉదయం యంత్రములకు, శిఖరములకు, ధ్వజ దేవతలకు, ప్రతిష్ట హోమము జరగగా, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా, దేవాలయ నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను వేద పండితుల మంత్రోత్సవాల మధ్య సాగింది. అనంతరం నూతన గాలి గోపురం, శ్రీరామ దత్త ఆశ్రమం పర్యవేక్షకులు జూలకంటి మల్లికార్జునరావు పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పలువురికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో మహిళలు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రారంభోత్సవ కార్యక్రమాలను కనులారా వీక్షించి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఇలాంటి కార్యక్రమం తమ ముందు జరగడం ఒక గొప్ప అనుభూతిగా భావించారు. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి అమ్మవార్ల ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ధ్వజస్తంభ, గాలిగోపురం దేవాలయ అభివృది ్ధకి అహర్నిశలు కృషిచేసిన ప్రధాన నిర్వాహకుడు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, దేవాలయ గాలిగోపురం అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి, కాతా రామచంద్రారెడ్డి, యరభం సుదర్శనరెడ్డి, యరభం ప్రభాకరరెడ్డి, కార్యదర్శి భూమా కృష్ణమోహన్‌రావు, కోశాధికారి దొంతు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు తువ్వా రవీంద్రనాథ్‌రెడ్డి, ఉప కార్యదర్శి పెద్ద సోమన్న, ఉప కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, టీటీడీ ధర్మ ప్రచారక్ రామమోహన్‌రావు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నేటి ఇంటర్ పరీక్షలు



నంద్యాల విద్య, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం అవుతున్నాయి. ఈనెల 20వ తేది వరకు జరిగే పరీక్షలు సజావుగా నిర్వహించాలని విద్యారు ్థలను భయాందోళనకు గురిచేయరాదని పరీక్షా కేంద్రాలో ్ల అన్నివసతి సౌకర్యాలు సమకూర్చాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆర్‌ఐఓలకు, డివిఈఓలకు, ఇంటర్‌బోర్డు అధికారులకు ప్రతే ్యక అదేశాలు గురువారం జారీచేశారు. పోలీస్ అదికారులతో సమన్వయం చేసుకోని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రశ్నపత్రాలు పరీక్షా కేంద్రానికి తరలించడంలోను, అన ్సర్ పేపర్లను పరీక్షా కేంద్రాల నుంచి పోస్టాఫీసు వరకు తీసుకెళ్లెందుకు పోలీస్‌ల సహకారం చాల అవసరం అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు మిగతా అధికారులతో సమన్వయం చేసుకోని పరీక్షలు నిర్వహించాలని అదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1559 పరీక్షా కేంద్రాల్లో 10,53,435 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. మాస్ కాపీయింగ్ నిరోధానికి ప్రతే ్యక చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షాకేంద్రాలను అకస్మిక తనిఖీ చేయాలన్నారు. ఉమ్మడి కర్నూలు. నంద్యాల జిల్లాల్లో నేటి నుంచి జరిగే పరీక్షలకు అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఇంటర్‌బోర్డు అధికారులు ఎస్ఎస్‌వి గురవయ్యాశెట్టి, సునీతలు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో 69 పరీక్షా కేంద్రాల్లో 47,412 మంది విద్యార్థులు, నంద్యాల జిల్లాలో 52 పరీక్షాకేంద్రాల్లో 28,399 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షాకేంద్రాల వద్ద అన్నివసతులు కల్పించాలని అధికారులు సూచించారు.

## ఘనంగా ముగిసిన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవాలు





ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవాలు బుధవారం మధ్యరాత్రితో ఘనంగా ముగిశాయి. జనవరి 16వ తేది నుండి ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల పరిధిలో సుమారు 43 రోజులు 33 గ్రామాల్లో పార్వేట ఉత్సవ పల్లకీలో కొలువుదీరిన జ్వాలా నరసింహ ప్రహ్లాద వరదస్వా ములు భక్తుల పూజలందుకున్నారు. చివరిరోజు బుధవారం సాయంత్రం రుద్రవరంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అదేనుసారం రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనరు అనిల్‌కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు.వీరితో పాటు అలంపూర్ జోగులాంబఆలయ కార్యనిర్వాహణ అధికారి పురంధర్‌కుమార్, కంచికామకోటి ఫిఠాధిపతి శంకర విజేంద్ర సరస్వతి రుద్రవరంలో పార్వేట ఉత్సవ పల్లకీలో కొలువుతీరిన జ్వాలా నరసింహ ప్రహ్లాదవరదస్వాములకు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు రమేష్, అర్చకులు మధు, సతీష్, సేతురామన్, దేవాలయ ఓఎస్‌డి శివప్రసాద్ జిపిఎ సంపత్‌లు వారిని సన్మానించి శ్రీలక్ష్మీనరసింహాస్వామి చిత్రపటాలను అందజేశారు. అనంతరం రుద్రవరంలో పూజలు ముగించుకొని ఉత్సమూర్తులు రాత్రి 11.30 నిమిషాలకు మండల పరిధిలోని హరినగరం దగ్గర గల ఇస్కాన్ అహోబిలంకు చేరుకోగా ఇస్కాన్ అహోబిలం ఇంచార్జ్ చంద్రకేశవ దాస్ అధ్వర్యంలో ఇస్కాన్ భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం తరుపున పంపిన పట్టువస్త్రాలను ఉత్సవమూర్తులకు సమర్పించారు. ఉత్సవ పల్లకీ సేదకోసం ఘనంగా ఏర్పాట్లు చేసి భజనలు, కీర్తనలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ప్రతే ్యక పూజలు నిర్వహించి గురువారం వేకువనే స్వామివారికి వీడ్కోలు పలికారు. ఉత్సవ పల్లకీ గురువారం ఉదయం అహోబిలం చేరుకోవడంతో అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. అహోబిల దేవస్థానం బ్రహోత ్సవాలకు సిద్ధమవుతుంది.

## జనం మెచ్చిన నేత.. తమ్మిదల సర్వేశ్వర్‌రెడ్డి



మిడుతూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త; నాగలూటి గ్రామంలో అంతా ఒక ఎత్తు అయితే గ్రామంలో మరో కీలక నేత జనం మెచ్చిన నేత ఒకరున్నారు. ఆయనే వైకాపా నాయకులు తమ్మిదల సర్వేశ్వ రరెడ్డి. మాటలు తక్కువ పనితనం ఎక్కువ. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ అభివృద్ధి కోసం ఎంతవరకైనా వెళ్లి చాప కింద నీరులా గ్రామ అభివృద్ధి కోసం కసితో పని పూర్తి చేయడంలో దిట్ట సర్వేశ్వర్‌రెడ్డి. పొగడ్తలకు పొంగిపోకుండా ప్రచారానికి, ఆర్భాటాలకు దూరంగా ఉంటూ తనదైన శైలిలో గ్రామాభివృద్ధి కోసం కలుపుగోలుగా అందరితో కలిసినిరంతరం అభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తి. గురువారం సాయంత్రం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో కూడా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కూడా సర్వేశ్వర్‌రెడ్డి లాంటి నాయకులు దొరకడం మాకు, మా వైకాపా పార్టీకి అదృష్టమని కొనియాడారు. ఏదిఏమైనా నాగలూటి గ్రామంలో రూ.2,49,38, 000 రికార్డుస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయడంతో పాటు సభ విజయవంతం కావడంలో సర్వేశ్వర్‌రెడ్డి కీలక పాత్ర కృషష ఎంతో ఉందని సిద్ధార్థతో పాటు పలువురు కొనియాడారు.

## తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది

**–మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్‌రెడ్డి**



బనగానపల్లె రూరల్, ఫిబ్రవరి 29, ప్రభా తవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్‌రెడ్డి గురు వారం విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. ఈసమావేశం లో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్‌రెడ్డి మాట్లాడు తూ రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు, అలాగే ప్రజల జీవితాలకు ఎంతోకీలకం అన్నారు. వైకాపా దొంగలకు వ్యతిరేకంగా తెదేపా, జనసేన పోరాడుతున్నా యని, తాడేపల్లిగూడెంలో జరిగిన తెదేపా, జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందన్నారు. తెదేపా, జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదని 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకోసం అలాగే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి అని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్‌రెడ్డి పేర్కొన్నారు. మన రాష్ట్రం పునఃనిర్మాణానికి ప్రజలు కూడ చేతులు కలపాలని సైకో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని ఆరోపించారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రమణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు హత్యచేసి ఇంటికి డోర్ డెలివరీచేయడం చాల దారుణమన్నారు. తెదేపా అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5లకు భోజనం పెడితే సైకో జగన్‌రెడ్డి వాటిని మూయించారన్నారు. కరోనా సమయంలో పేస్‌మాస్కులు అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్‌ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి హతమార్చడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మన్నారు. తెదేపా పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస ్తామని తెదేపా, జనసేన పొత్తు సూపర్‌హిట్. తెదేపా విన్నింగ్ వైకాపా లూజింగని మాజీ ఎమ్మెల్యే బీసీ ఏద్దేవా చేశారు.

## అడిగిన వెంటనే ఆసరాగా నిలిచిన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా

**- రూ.15లక్షల రుపాయల సిఎం సహాయనిధులు మంజూరు చేయించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

**- సిఎం జగనన్న,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి రుణపడి ఉంటామన్న బాధితులు..**



వెల్దుర్తి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : అమ్మా అని అడిగిన వెంటనే స్పందించి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి బాధిత వారాధి చిన్నమాదన్న కుటుంబానికి ఆసరాగా నిలిచారు.వెల్దుర్తి మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన చిన్నమాదన్న ఇటీవల కడుపునొప్పితో కర్నూలులోని స్టార్ హాస్పిటల్‌లో చేరి వైద్యచికిత్సలు చేయించుకున్నారు.అయితే కడుపునొప్పి తీవ్రమై లివర్ మార్పు ఆపరేషన్ చేయాలంటూ వైద్యులు తెలిపారు.ఈ సౌకర్యం తమ వద్ద లేదని హైదరాబాద్‌లోని కాంటినెంటల్ హాస్పిటల్‌కు వెళ్లాలని సూచించగా కుటంబసభ్యులు అతన్ని అక్కడకు తీసుకెళ్లారు.అక్కడి వైద్యులు వైద్యపరీక్షలు చేసి లివర్ మార్పు ఆపరేషన్‌ను వెంటనే చేయాలని దీనికి రూ.20లక్షల రుపాయలు ఖర్చు అవుతాయని పేర్కొన్నారు.దీంతో దిక్కుతోచని స్థితిలో గ్రామపెద్దలతో కలిసి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిని ఆ కుటుంబసభ్యులు కలిశారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి స్పందించి సిఎం జగనన్న దృష్టికి సమస్యను తీసుకెళ్లి సిఎంఓ అధికారులతో మాట్లాడి సిఎం సహాయనిధి కింద రూ.15లక్షల రుపాయలను మంజూరు చేయించింది. ఇందుకు సంబంధించిన ఎల్ఓసి పత్రాన్ని గురువారం కర్నూలు నగరంలోని తమ స్వగృహంలో బాధిత కుటుంబసభ్యులకు వైకాపా నాయకుల తో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి అందించారు.తాము చాలా కాలంగా ఎమ్మెల్యేలను చూస్తున్నామని ఇలాంటి ఎమ్మెల్యేను చూడలేదమ్మా అంటూ మీకు,జగనన్నకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యే శ్రీదేవితో అన్నారు. గ్రామస్తులు సైతం ఈ సహాయంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.